# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 122 ప్రకాశం, ఆదివారం 01- 02 - 2026 పేజీలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## వేరు వెంకటేశ్వర స్వామి ఆలయంలోపూజలు





**ఉలవపాడు క్రైం కౌంటర్ ప్రతినిధి,** మండలంలోని మన్నేటికోట అడ్డ రోడ్డు సమీపంలో ఉన్న శ్రీవేరు వెంకటేశ్వర స్వామి ఆలయంలో మాఘమాసం శని త్రయోదశి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు శనివారం జరిగాయి. స్వామికి కళ్యాణ మహోత్సవం రంగ రంగా వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి దర్శనానికి భక్తులు క్యూ లో బారులు తీరారు. అర్చకులు విశేష పూజలను నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయము భక్తులతో కిటకిటలాడింది. అన్న సంతర్పణ కార్యక్రమంలో వందలాదిమంది భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికిమాజీ మంత్రి ఆదిమూలపు సురేష్, తదితరులు హాజరయ్యారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి.. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి





**ఒంగోలు క్రైం కౌంటర్ ప్రతినిధి,** విద్య, వైద్యంతో పాటు వనం నేడు ప్రతి ఒక్కరికీ అవసరమని రాష్ట్ర దేవాదాయశాఖ జిల్లా ఇన్చార్జి మంత్రి.ఆనం రామనారాయణ రెడ్డి చెప్పారు. ఈ దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు స్వచ్ఛంద సంస్థలు

సహకారం అందించడం హర్షనీయమన్నారు. కందుకూరులోని టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో రెండు ఎకరాల విస్తీర్ణంలో, స్కందపురి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ' మియావాకీ ' ఫారెస్ట్ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి శనివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నెల్లూరు ఎంపీవేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ.బీద రవిచంద్ర, స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, కలెక్టర్ పి.రాజాబాబు, సబ్ కలెక్టర్ హిమ వంశీ, మాజీ ఎమ్మెల్యే .దివి శివరాం, మున్సిపల్ కమిషనర్ అనూషలతో కలిసి ఆయన మొక్కలను నాటారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ కాలుష్యాన్ని తగ్గించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా నగరవనాలను పెంచేందుకు చర్యలను తీసుకుంటున్నట్లు చెప్పారు. 50 ఎకరాల విస్తీర్ణం ఉన్న ఈ ప్రాంగణంలో మరిన్ని విద్యాసంస్థలు, నగర వనాలు రావలసిన అవసరం ఉ ందన్నారు. సామాజిక స్పృహతో, ముందు చూపుతో ప్రతి ఒక్కరూ ఇలాంటి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆయనపిలుపునిచ్చారు.

నెల్లూరుఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ 2047 నాటికి రాష్ట్రంలో అటవీ విస్తీర్ణాన్ని 50 శాతానికి పెంచే లక్ష్యంతో ప్రభుత్వ చర్యలను తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ లక్ష్యసాధనలో ఇలాంటి నగర వనాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. మన చుట్టూ పచ్చదనం ఉండే లక్ష్యంతో అందరూ తమ వంతు బాధ్యత నిర్వహించాలని ఆయన కోరారు. ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడుతూ ఇలాంటి మంచి కార్యక్రమాలను నిర్వహించే స్వచ్ఛంద సంస్థలకు వ్యక్తిగతంగా తన వంతు సహాయ సహకారాలను అందిస్తానన్నారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆక్సిజన్ కొనుక్కునే పరిస్థితి రాకూడదన్నారు. భావితరాలకు మంచి పర్యావరణాన్ని అందించే క్రమంలో ప్రభుత్వానికి స్వచ్ఛంద సేవా సంస్థలు కూడా తోడుగా నిలవాలని కోరారు.

జిల్లాకలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ విద్యాభ్యాసంతో పాటు పర్యావరణాన్ని కాపాడుకోవడంపైనా బాల్యదశ నుంచే ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలన్నారు. నేడు నాటే ఈ మొక్కలు 30 ఏళ్లలో మహా వనంగా మారి భావితరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. సబ్ కలెక్టర్ హిమ వంశీ మాట్లాడుతూ సుస్థిరాభివృద్ధి సాధనలో ఇలాంటి నగరవనాలు ఎంతో కీలకం అన్నారు. దివి శివరాం మాట్లాడుతూ అభివృద్ధితో పాటు ఇలాంటి నగర వనాల ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో స్కందపురి సేవా సమతి చైర్మన్ పువ్వాడ మౌనిక, కళాశాల ప్రిన్సిపాల్ రవికుమార్, ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


మియావాకీ అంటే ఏమిటి..?

మియావాకీ అనేది జపాన్ కు చెందిన పర్యావరణవేత్త పేరు. వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు తక్కువ విస్తీర్ణంలో వివిధ రకాల

ఎక్కువ చెట్లు పెంచేలా ప్రయోగం చేసి సఫలీకృతమయ్యారు. వివిధ దేశాలు సైతం ఈ విధానాన్ని అవలంబిస్తున్నాయి. మన రాష్ట్రంలో ఇప్పటివరకు యోగివేమన, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయాల్లో మాత్రమే ఈ విధానాన్ని అమలు చేశారు. రాష్ట్రంలో తొలిసారిగా ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో కందుకూరులో చేపట్టారు. వివిధ రకాలైన సుమారు రెండు వేల మొక్కలను విద్యార్థులు నాటారు. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా వీటిని పెంచుతామని పువ్వాడ మౌనిక తెలిపారు.

పెన్షన్ల పంపిణీ దీనికి ముందుగా ఎస్టీ కాలనీలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి, ఎంపి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, కలెక్టర్, సబ్ కలెక్టర్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. సమ్మర్ స్టోరేజీ ట్యాంక్ నుంచి టిట్కో ఇళ్ల వద్దకు, అఏకలవ్య నగర్ లో రూ.86.50 లక్షల వ్యయంతో కల్వర్టులు, సిసి రోడ్ల నిర్మాణానికి వీరు శంకుస్థాపన చేశారు.

## జ్యోతుల నవీన్ కు శుభాకాంక్షలు తెలిపిన ఆకుపాటి



**పామూరు, జనవరి 31, క్రైం కౌంటర్** కాకినాడ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేయుచున్న జ్యోతుల నవీన్ ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ , మిత్రులు కలసి శుభాకాంక్షలు తెలిపారు.

# తొమ్మిదేళ్లుగా రిజిస్ట్రేషన్‌లు నిలిచాయి!

### నిషేధిత జాబితాలో చేర్చిన దేవదాయ శాఖ
### ప్రజా ప్రభుత్వంపై ఏడు గ్రామాల ప్రజల ఆశలు

**క్రైం కౌంటర్ న్యూస్ :** తాళ్లూరు, జనవరి 31 : నిషేధిత జాబితాలో చేర్చిన పట్టా భూములకు విముక్తి కల్పించకపోవడంతో ఏడు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 2016లో మండలంలోని తాళ్లూరు, బొద్దికూరపాడు, నాగంబొట్లపాలెం, లక్కవరం, రామభద్రాపురం, సోమవరప్పాడు, బెల్లంకొండవారిపాలెం, శివరాంపురంలో గ్రామకంఠంకు చెందిన పలు సర్వే నంబర్లలోని గృహాలను దేవుని ఆస్తి అన్నట్లుగా దేవదాయశాఖ అధికారులు 22(ఏ) నిషేధిత జాబితాలోకి చేర్చ డంతో సమస్య జఠిలమైంది. తాళ్లూరులోని గ్రామ కంఠం సర్వే నంబర్ 268లోని ఆస్తులు శ్రీవేణుగోపాల, రామలింగేశ్వరస్వామి, శ్రీఆంజనేయస్వాము లివిగా, నాగంబొట్లపాలెం గ్రామకంఠం 505 సర్వే నంబర్‌లోని ఆస్తులను శ్రీసీతారామస్వామి, బెల్లంకొండవారిపాలెం గ్రామకంఠం 9 సర్వే నంబర్‌లోని ఆస్తులను సీతారామస్వామి ఆస్తులుగా నమోదు చేశారు. అలాగే బొద్దికూరపాడు గ్రామకంఠ సర్వే నంబర్ 114లోని ఆస్తులను శ్రీసోమేశ్వర, జ్వాలాముఖి అమ్మవార్లు, అదేగ్రామంలో 115లోని గ్రామకంఠ ఆస్తులను శ్రీమాధవస్వామి, లక్కవరం గ్రామకంఠం 193/3 శ్రీమల్లేశ్వర వీరభద్రయ్య, శ్రీరామలింగేశ్వరస్వాముల స్వాముల ఆస్తులుగా చేర్చారు. సోమవరప్పాడు గ్రామకంఠం సర్వే నంబర్16లోని ఆస్తులను శ్రీవీరాంజనేయ స్వామి, శివరాంపురం గ్రామకంఠం సర్వే నంబర్ 110లోని ఆస్తులను శ్రీవేణుగోపాల, ప్రతాపఆంజనేయస్వామి పేర్లమీద పట్టా భూములను 22ఏ నిషేధిత జాబితాలో నమోదు చేశారు. ఈ భూముల రిజిస్ట్రేషన్లు నిలుపుదల చేస్తూ దేవదాయశాఖ అధికారులు దర్శి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి లిఖితపూర్వకంగా నివేదిక ఇచ్చారు. దీని ఆధారంగా పట్టా భూముల క్రయవిక్రయాలు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో నిలిచిపోయాయి.

సర్వే చేసి పంపినా మార్పులేదు



ప్రజల పట్టా భూములను దేవుని ఆస్తి అన్నట్లుగా దేవదాయశాఖ అధికారులు 22(ఏ) నిషేధిత చట్టం జాబితాలో చేర్చడంవల్ల జరుగుతున్న కష్టనష్టాలను గుర్తించిన ప్రజాప్రభుత్వం ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది. 22(ఏ)జాబితా నుంచి గ్రామకంఠం భూములను తొలగించింది. దీంతో ఏడు గ్రామాలకు చెందిన పట్టాభూమి హక్కుదారులు తమ సమస్య పరిష్కారమవుతుందని ఆశించారు. ఆ దిశగా దేవదాయ, రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో వారు ఆందోళన చెందుతున్నారు. గతేడాది నిర్వహించిన రెవెన్యూ గ్రామ సదస్సుల్లో ఆయా గ్రామాల ప్రజలు తమ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలని లిఖితపూర్వక ఫిర్యాదుచేశారు. దీంతో తహసీల్దార్, మండల సర్వేయర్, వీఆర్‌వో, విలేజ్ సర్వేయర్లు ఆయా గ్రామాల్లో పర్యటించారు. ఆలయ విస్తీర్ణాలను సర్వే చేసి సబ్ డివిజన్ చేశారు. మిగిలిన భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలని జిల్లా అధికారులకు గతేడాది ఫిబ్రవరిలో నివేదికలు అందజేశారు. ఇప్పటివరకు పట్టా భూములు నిషేధిత జాబితా నుంచి తొలగలేదు. దీంతో రిజిస్ట్రేషన్లు జరగడం లేదు. సొంత భూములు 22(ఏ) నిషేధిత జాబితాలో ఉండటంతో తీవ్రఇబ్బందులు పడుతున్నామని ఆయాగ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని 22-ఏ నిషేధిత జాబితా నుంచి తమ సొంత ఆస్తులకు విమక్తి కల్గించాలని ఏడు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# బూతుల రాంబాబు బరితెగింపు.. రాయలేని భాషలో సీఎంపై బూతులు



**కల్తీ నెయ్యి ఫ్లెక్సీ వివాదంలో తొలుత అడ్డగోలుగా రెచ్చిపోయిన అంబటి**
**రాంబాబు తీరుతో రోజంతా రగిలిన గుంటూరు**
**అడ్డుకోబోయిన మహిళలను మరింత రెచ్చగొట్టేలా పోలీసుల సమక్షంలోనే దూషణల పర్వం**
**క్షమాపణ చెప్పాలంటూ అంబటి ఇంటి వద్దకు పెద్దఎత్తున టీడీపీ కార్యకర్తలు, మహిళలు**
**అక్కడ మరోసారి చంద్రబాబుపై అవాకులు**
**టీడీపీ తమ్ముళ్లపై చెలరేగిపోయిన వైనం**
**రౌడీషీటర్లతో దాడిచేయించి, తరిమిన అంబటి**
**దీంతో మరింతగా రగిలిపోయిన టీడీపీ శ్రేణులు**
**అంబటి ఇల్లు, కార్యాలయంపై దాడి.. విధ్వంసం**
**అంబటిని అరెస్టు చేసి వజ్ర వాహనంలో తరలింపు**
**పలు సెక్షన్ల కింద కేసుల నమోదు**
**ఆ తర్వాత కొద్దిసేపటికి అంబటి ఆఫీస్ కిటికీ, రెండు కార్లకు నిప్పు పెట్టిన ఆందోళనకారులు**
**రాష్ట్రవ్యాప్తంగా అంబటి దిష్టిబొమ్మల దహనం**

**క్రైం కౌంటర్ న్యూస్ :**గుంటూరు, జనవరి 31 : వైసీపీ నేత అంబటి రాంబాబు అడ్డగోలుగా రెచ్చిపోయారు. రాష్ట్ర ముఖ్యమంత్రిపై బూతులతో విరుచుకుపడ్డారు. పోలీసుల సమక్షంలోనే చెలరేగిపోయారు. సీఎం చంద్రబాబుపై చేసిన బూతు వ్యాఖ్యలపై ప్రశ్నించడానికి ప్రయత్నించిన తెలుగుదేశం మహిళా కార్యకర్తలపైనా అంబటి నోరుపారేసుకున్నారు. 'దమ్ముంటే అరెస్టు చేసుకోండి..' అంటూ పోలీసులను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేశారు. దీంతో శనివారం గుంటూరు నగరం దాదాపు ఎనిమిది గంటలపాటు హైటెన్షన్‌తో అట్టుడికిపోయింది. అంబటి అరెస్టుతో చివరకు ఆ అంశం శాంతించగా, రాష్ట్రవ్యాప్తంగా పలు పోల?సస్టేషన్లలో టీడీపీ కార్యకర్తలు అంబటిపై ఫిర్యాదు చేశారు. అసలేం జరిగిందంటే... టీటీడీలో కల్తీ నెయ్యి ఘటనపై రాష్ట్రవ్యాప్తంగా ఫ్లెక్సీలు వెలిశాయి. గుంటూరు నగరంలోని ఇన్నర్ రింగ్ రోడ్డు చిల్లీస్ దాబా వద్ద కూడా అలాంటి ఒక ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. అంబటి రాంబాబు శుక్రవారం ఆ ఫ్లెక్సీ వద్దకు వెళ్లి మీడియాతో మాట్లాడుతూ, 24 గంటల్లో దానిని తొలగించాలని, లేదంటే తానే తీసివేస్తానంటూ హెచ్చరించారు. చెప్పినట్లుగానే శనివారం మరోసారి ఆ ఫ్లెక్సీ వద్దకు వచ్చి, దానిని తొలగించాలని అక్కడ ఉన్నవారికి చెప్పి.. గోరంట్ల వెంకటేశ్వర స్వామి గుడిలో పూజ చేయడానికి వెళ్లారు.రాంబాబు ఫ్లెక్సీ వద్దకు వచ్చారని తెలుసుకున్న తెలుగుదేశం కార్యకర్తలు అక్కడకు చేరుకున్నారు. తిరిగొచ్చి రాంబాబు ఒకవేళ ఫ్లెక్సీ చించితే అడ్డుకోవాలని పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు, మహిళలు అక్కడకు చేరుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు కూడా అక్కడ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో అంబటి తన కారులో ఫ్లెక్సీ వద్దకు వచ్చారు. అక్కడ ఉన్న ఓ టీడీపీ మహిళ గురించి అనుచితంగా మాట్లాడారు. దీంతో మహిళలంతా ఆయనకు ఎదురు తిరిగారు. అప్పటివరకు కారులో ఉన్న అంబటి ఆవేశంతో ఊగిపోతూ.. కారు కిటికీలోంచి తల బయటకు పెట్టి.. పోలీసులు వింటుండగానే.. లం.కొ. అంటూ రాయలేని భాషలో చంద్రబాబుపై అసభ్యకరమైన పదజాలం ప్రయోగించారు. దీంతో ఒక్కసారిగా ఆగ్రహంతో రగిలిపోయిన తెలుగు తమ్ముళు ... అంబటి కారును అడ్డుకోబోగా.. పోలీసులు వారించారు. రాంబాబును అక్కడినుంచి పంపించివేశారు.

**అంబటి అరెస్టు.. హైడ్రామా..**

చంద్రబాబును దూషించడమే కాకుండా ఇంటి వద్ద నడిరోడ్డుపై మీడియా సమావేశం ఏర్పాటు చేసి బహిరంగంగా సవాల్ విసరడాన్ని టీడీపీ కార్యకర్తలు జీర్ణించుకోలేకపోయారు. అంబటి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో మహిళలు ఆయన ఇంటి ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అదే సమయంలో తెలుగు యువత నాయకులు శివ నాగమల్లేశ్వరరావు (మల్లి), కనపర్తి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే మాధవి భర్త రామచంద్రరావు తమ అనుచరులతో అంబటి కార్యాలయంలోకి దూసుకు వెళ్లారు. అప్పటివరకు అంబటికి అండగా ఉన్న వైసీపీ కార్యకర్తలు తలోదిక్కు పారిపోయారు. అంబటి రాంబాబు ఇంటిలోకి వెళుతున్న తెలుగుదేశం కార్యకర్తలపై అక్కడే ఉన్న వైసీపీకి చెందిన రౌడీ షీటర్లు దాడికి పాల్పడ్డారు. ఇంటి సమీపంలో ఉన్న వైసీపీ కార్యాలయంలో ఉన్న అంబటిపై కొందరు టీడీపీ కార్యకర్తలు దాడికి యత్నించారు. అక్కడే బందోబస్తు విధుల్లో ఉన్న సీఐలు, ఎస్సైలు వారందరినీ అదుపులోకి తీసుకొని బయటకు నెట్టుకొచ్చారు. పెద్ద సంఖ్యలో పోలీసులు అంబటి ఉన్న గది వద్ద మోహరించి తెలుగుదేశం శ్రేణులను అడ్డుకున్నారు. ఇంతలో కార్యకర్తలు అంబటి కార్యాలయంలోని మిగిలిన రెండు గదుల్లో ఉన్న ఫర్నిచర్, ఫొటోలు అద్దాలు ధ్వంసం చేశారు. ఆ తర్వాత కార్యాలయం ఎదురుగా ఉన్న అంబటి ఇంటిపై దాడి చేశారు. ఇంటి అద్దాలు, పూల కుండీలు ధ్వంసం చేశారు. పరిస్థితిని ముందే పసిగట్టిన అంబటి తన కుటుంబ సభ్యులను వేరే ప్రాంతానికి తరలించారు. ఇంటిలో ఎవరూ లేకపోవడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోలేదు. పరిస్థితి చేయి దాటిపోతుందని భావించిన పోలీసు అధికారులు, పెద్ద సంఖ్యలో పోలీసు బలగాలను అంబటి ఇంటి వద్దకు తరలించారు.

అంబటి క్షమాపణ చెప్పాల్సిందేనంటూ మరోసారి టీడీపీ కార్యకర్తలు అక్కడకు పెద్దఎత్తున చేరుకున్నారు. మరోసారి ఆయన కార్యాలయం, ఇంటిపై దాడి చేశారు. ముఖ్యమంత్రిని దూషించిన అంబటిని ఎందుకు అరెస్టు చేయడం లేదంటూ పోలీసులతో వాగ్వాదానికి దిగారు. దీంతో రాత్రి 10.30 గంటల వరకు అంబటి నివాసం వద్ద తీవ్ర ఉద్రిక్త వాతావరణం కొనసాగింది. ఈ సమయంలో అంబటి రాంబాబును పోలీసులు అరెస్టు చేసి షీల్డ్‌లు పట్టుకున్న పోలీసుల వలయం మధ్య తీసుకొచ్చి వజ్ర వాహనం ఎక్కించి.. తరలించారు. ఆ సమయంలో కోడుగుడ్లు, రాళ్లతో ఆందోళనకారులు దాడి చేశారు. పకడ్బందీ రక్షణ మధ్య అంబటిని నల్లపాడు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆ తర్వాత ఆందోళనకారులు అంబటి కార్యాలయం కిటికీకి, అంబటికి, ఆయన అనుచరుడికి చెందిన రెండు కార్లకు నిప్పుపెట్టారు.

**అంబటి ఇంటి వద్ద రౌడీషీటర్ల హడావుడి..**

చంద్రబాబును దూషించిన మీడియా వైరల్ కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ శ్రేణుల్లో ఆగ్రహం పెల్లు బుకింది. తెలుగు మహిళలు గుంటూరు నగరంలోని అంబటి రాంబాబు ఇంటి వద్దకు చేరుకుని నిరసనకు ప్రయత్నించారు. అయితే అప్పటికే ఆయన ఇంటి వద్దకు వైసీపీ శ్రేణులతో పాటు రౌడీషీటర్లు చేరుకున్నారు. వారు తెలుగు మహిళల వెంటపడి తరిమికొట్టారు. విషయం తెలుసుకున్న టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున అంబటి ఇంటి వద్దకు వెళ్లే ప్రయత్నం చేయగా, పోలీసులు వారి ని అక్కడ అడ్డుకున్నారు. ఇంటి వద్ద నడిరోడ్డుపై మరోసారి రెచ్చిపోయిన అంబటి.. అక్కడే మీడియాతో మాట్లాడుతూ, మరోసారి చంద్రబాబును ఉద్దేశించి ఇష్టానుసారంగా మాట్లాడారు. "చంద్రబాబును నేను తిట్టలేదు. నన్ను చంపడానికి కర్రలు, రాడ్లతో టీడీపీ కార్యకర్తలు, మహిళలు రావడంతో వారిపై ఆగ్రహం వ్యక్తం చేసే క్రమంలో క్షణికావేశంలో అలా మాట్లాడా ల్సి వచ్చింది. నన్ను తిడుతున్న మహిళలను నేను కూడా ఒక మనిషిగా తిట్టకూడదా? చంద్రబాబుకు, లోకేశ్‌కు, ఆయన నడిపిస్తున్న రెడ్ బుక్‌కు నా ఇంట్లో కుక్క కూడా భయపడదు. దమ్ముంటే అరెస్టు చేసుకోండి. అరెస్టుకు సిద్ధంగా ఉన్నా... బెయిల్ కూడా తీసుకోను... జైల్లో ఉంటా... నీ సంగతి తెలుస్తా.. ఐ డోంట్ కేర్... నేను పారిపోను. ఇంట్లోనే ఉంటా... ఇది తెగింపు కాదు పిల్లిని కట్టేసి కొడితే పులిలా మారుతుంది. ప్రస్తుతం నేను కూడా అలానే..." అంటూ తనను పులిలా అభివర్ణించుకున్నారు..

# మహిళా ఆరోగ్యానికి కొత్త భరోసా.. మహారాష్ట్రలో 510 ప్రత్యేక మెనోపాజ్ క్లినిక్‌లు ప్రారంభం

**క్రైం కౌంటర్ న్యూస్ , జనవరి 31**స్త్రీల జీవితంలో మెనోపాజ్ (రజోనివృత్తి) అనేది శారీరకంగా, మానసికగా ఎంతో కీలకమైన మార్పులను తీసుకొచ్చే దశ. సాధారణంగా 45 నుండి 55 ఏళ్ల మధ్యలో వచ్చే ఈ సమయంలో హార్మోన్ల మార్పుల వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. అయితే, మన సమాజంలో చాలామంది మహిళలు వీటిని వయసుతో పాటు వచ్చే సహజ మార్పులుగా భావించి నిర్లక్ష్యం చేస్తుంటారు. ఈ నేపథ్యంలో మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించిన మహారాష్ట్ర ప్రభుత్వం, దేశంలోనే తొలిసారిగా భారీ ఎత్తున మెనోపాజ్ క్లినిక్‌లను అందుబాటులోకి తీసుకువచ్చింది.

రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి 510 మెనోపాజ్ క్లినిక్‌లను ఏర్పాటు చేయడం ఒక చారిత్రాత్మక నిర్ణయంగా నిలుస్తోంది. ఈ కేంద్రాల ద్వారా మహిళలకు కేవలం ప్రాథమిక చికిత్స మాత్రమే కాకుండా, సమగ్రమైన ఆరోగ్య సంరక్షణను అందించాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ముఖ్యంగా మెనోపాజ్ సమయంలో వచ్చే ఎముకల బలహీనత (దీశీఅవ ఎముశ్రీష్ట్ర), గుండె సంబంధిత సమస్యలు (ఎముతీ ఎముశ్రీష్ట్ర), మరియు హార్మోన్ల అసమతుల్యత వంటి కీలక అంశాలపై ఇక్కడ నిపుణులైన వైద్యులు ప్రత్యేక పరీక్షలు నిర్వహించి తగిన సలహాలు సూచనలు అందిస్తారు.

శారీరక సమస్యలతో పాటు మెనోపాజ్ సమయంలో మహిళలు తీవ్రమైన మానసిక ఆందోళన, ఒత్తిడి, మరియు నిద్రలేమి వంటి సమస్యలను ఎదుర్కొంటారు. వీటిని పరిష్కరించేందుకు ఈ క్లినిక్‌లలో మెంటల్ హెల్త్ (మానసిక ఆరోగ్యం) కౌన్సెలింగ్‌కు కూడా ప్రాధాన్యతనిస్తున్నారు. మానసిక దృఢత్వం ఉంటేనే శారీరక మార్పులను తట్టుకోవడం సులభతరం



అవుతుందని, అందుకే ప్రతి మహిళా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వైద్యారోగ్య శాఖ అధికారులు వెల్లడించారు. ఈ క్లినిక్‌లు మహిళల్లో కొత్త ధైర్యాన్ని నింపుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఈ వినూత్న కార్యక్రమం ద్వారా మెనోపాజ్ పట్ల సమాజంలో ఉన్న అపోహలను తొలగించి, మహిళల్లో అవగాహన పెంచడం ప్రధాన ఉద్దేశ్యం. తమ ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహించకుండా, సమస్యలు తలెత్తిన వెంటనే నిపుణులను సంప్రదించేలా మహిళలను ప్రోత్సహించడం ఈ కేంద్రాల ప్రత్యేకత. మహారాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ అడుగు ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలవనుంది. మహిళలు తమ జీవితంలోని ఈ రెండో ఇన్నింగ్స్‌ను ఆరోగ్యంగా, ఆనందంగా గడపాలనే సంకల్పంతో ఈ వ్యవస్థను రూపొందించారు.

## మాజీ పి డి సి సి బ్యాంక్ చైర్మన్ మేదర మెట్లశంకర్ రెడ్డి కుటుంబ సభ్యులకు పరామర్శ



**ఉలవపాడు క్రైం కౌంటర్ ప్రతినిధి**,సీనియర్ నాయకుడు, ప్రకాశం జిల్లా మాజీ పిడిసిసి బ్యాంక్ చైర్మన్, బడ్డిపూడి గ్రామానికి చెందిన మేధరమెట్ల శంకర్ రెడ్డి ఇటీవల అనారోగ్యం కారణం గా మరణించారు. ఆయన కుటుంబ సభ్యులను మాజీ టీటీడీ బోర్డు చైర్మన్, రాజ్యసభ సభ్యులు వై వి సుబ్బారెడ్డి శనివారంపరామర్శించారు .,రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తుల బ్రహ్మానంద రెడ్డి ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాడిపర్తి చంద్రశేఖర్ , ఒంగోలు నియోజకవర్గం సమన్వయకర్త చుండూరి రవి మాజీ జిల్లా కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మాదాసీ వెంకయ్య , రమణారెడ్డి , వెంకటేశ్వరరావు కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి నాయకులు పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ , గణేశం గంగిరెడ్డి , అమర్నాథ్ రెడ్డి , గ్రామ వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# పెన్షన్ పంపిణీ కార్యక్రమం



**వలేటివారిపాలెం క్రైశీ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి**, మండలంలోని పెన్షన్ పంపిణీ కార్యక్రమం లో భాగముగా బడే వారి పాలెం, నేకు నాంపురం, వల్లేటివారిపాలెం, పోలినేని పాలెం గ్రామంలలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం తీరు తెన్నులను ఎంపీడీవో శంకరరావు శనివారం పరిశీలించారు.

## పెన్షన్ పంపిణీ తీరు తెన్నులను పరిశీలన

**వలేటివారిపాలెం జనవరి 31,** ప్రభాత వార్త,మండలంలోని పెన్షన్ పంపిణీ కార్యక్రమంను ఎంపీడీవో వై. శంకర రావు శనివారం పరిశీలించారు. ఇందులో భాగముగా బడే వారి పాలెం, నేకు నాంపురం, వల్లేటివారిపాలెం, పోలినేని పాలెం గ్రామంలలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం తీరు తెన్నులను ఆయన సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

# అభివృద్ధి పనుల సదస్సు



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** కుప్పంలో జరిగిన ఆదర్శ పైలెట్ అభివృద్ధి పనులు సదస్సు శనివారం జరిగింది. ఈ సదస్సులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , శాసన మండలి సభ్యులు , ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్ , జిలాని భాష , తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కరోజే రూ. 2.47 కోట్లు



**క్రైం కౌంటర్ న్యూస్ :** ఒంగోలు క్రైం, జనవరి 31 : భూముల విలువ ఆది వారం నుంచి పెరగనుండటంతో రిజిస్ట్రేషన్ కార్యాలయాలు కిక్కిరిసి పోయాయి. శనివారం ఒక్కరోజే 551 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్లు జరగగా రూ.2.47 కోట్ల మేర ఆదాయం వచ్చింది. రాత్రి పొద్దుపోయే వరకు కార్యకలాపాలు కొనసాగాయి. అత్యధికంగా ఒంగోలులో 114, మార్కాపురంలో 114 రిజిస్ట్రేషన్లు చేశారు. దర్శిలో 72, కనిగిరిలో 63, ఎర్రగొండపాలెంలో 27, సింగరాయకొండలో 27, పొదిలిలో 41, కంభంలో 23, గిద్దలూరులో 23, సంతనూతలపాడులో 19, చీమకుర్తిలో 16, అమ్మనబ్రోలులో 12 డాక్యుమెంట్లు చేశారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు వచ్చిన వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నట్లు జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు తెలిపారు.

# వైసీపీ నాయకులు ఆక్రమించి కంచెవేసిన భూమి

**యథేచ్ఛగా ప్రభుత్వ భూమి ఆక్రమణ**
**పాగా వేసిన వైసీపీ నాయకులు**
**దీని విలువ రూ.5కోట్లపైనే..!**
**గత ప్రభుత్వంలో నకిలీ పత్రాలతో ప్లాట్లు వేసి విక్రయం**
**పత్రికల్లో వచ్చిన కథనాలతో భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసిన రెవెన్యూ అధికారులు**
**వైసీపీ ప్రభుత్వం చివరలో చక్రంతిప్పిన కబ్జాదారులు**
**వీఆర్వోకి తాయిలాలు ఇచ్చి రికార్డులో మార్పులు**
**గత అధికారుల మోసాలతో దిక్కుతోచని పరిస్థితిలో రెవెన్యూ యంత్రాంగం**




సింగరాయకొండ, జనవరి 31 : సింగరాయ కొండ మండలంలో ఐదేళ్లు అధికారాన్ని అడ్డుపెట్టుకొని అడ్డగో లుగా అసైన్డ్, ప్రభుత్వ, పోరంబోకు, తీరప్రాంత భూములను సైతం వైసీపీ నాయకులు కొల్లగొట్టారు. ఖాళీస్థలం కనిపిస్తే కబ్జా చేశారు. ఈక్రమంలో ప్రభుత్వ భూములకు సైతం నకిలీ పట్టాలు సృష్టించి హస్తగతం చేసుకోవడంలో ఆరితేరిన ముఠా కన్ను సుమారు రూ.5కోట్ల విలువ చేసే భూమిపై పడింది. సింగరాయకొండ పంచాయతీ పరిధి సోమరాజుపల్లి గ్రామ రెవెన్యూలోని బాలయోగినగర్ వద్ద హైవే పక్కన సర్వే నెం.659–3లో 2.74 ఎకరాలు ఉంది. సదరు భూమిలో గత వైసీపీ ప్రభుత్వంలోనే ఆ పార్టీ నాయకులు ప్లాట్లువేసి అమ్మకాలు ప్రారంభించారు. భూఆక్రమణపై 'ఆంధ్రజ్యోతి'తోపాటు పలు పత్రికల్లో అప్పట్లో వార్తలు ప్రచురితమయ్యాయి. దీంతో అప్పటి రెవెన్యూ అధికారులు అది ప్రభుత్వ భూమి అని, అందులోకి ప్రవేశిస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. దీంతో అక్రమార్కులు వెనక్కి తగ్గారు. అయితే ప్రస్తుతం ఓ రెవెన్యూ అధికారిని మంచి చేసుకుని రికార్డుల మాయ చేసినట్లు సమాచారం.

**అసైన్డ్ పట్టాతో మోసం.!**

సర్వే నెం. 659–3లో 2.74 ఎకరాల ప్రభుత్వ భూమిని 1994లో సింగరాయకొండకు చెందిన కుంచాల విజయ అనే మహిళకు అసైన్డ్ పట్టా కేటాయించినట్లు రికార్డుల్లో నమోదై ఉందని రెవెన్యూ అధికారులు చెప్తున్నారు. అయితే ఈ పట్టాను కొన్నేళ్ల క్రితం ప్రభుత్వ అవసరాల కోసం రద్దు చేసినట్లు సమాచారం. దీంతో ఆ భూమి దాదాపు పదేళ్ల నుంచి ఖాళీగానే ఉంది. అందులో ఎటువంటి పంటలు సైతం సాగు చేయలేదు. జాతీయ రహదారి సమీపంలో ఆవాసాల పక్కనే ఉండటంతో వైసీపీ నాయకుల కన్ను దానిపై పడింది. గతంలో పట్టా ఉన్న మహిళకు కొంత నగదును ఎరవేశారు. ఆమె దగ్గర తాము కొనుగోలు చేసినట్లు అందులోకి ప్రవేశించారు.

**నకిలీ పట్టాలతో ప్లాట్ల అమ్మకం**

భూమిని కొనుగోలు చేసినట్లు, అందుకు సంబంధించిన అన్ని పత్రాలు తమ దగ్గర ఉన్నట్లు ప్రజలను వైసీపీ నాయ కులు మభ్యపెట్టారు. అనంతరం లేఅవుట్ వేసి 3 సెంట్ల చొప్పున ఒక ప్లాట్‌గా ఏర్పాటు చేసి అమ్ముకున్నారు. దీనికి సంబంధించి కొనుగోలుదారులకు తమ బినామీల చేత అగ్రిమెంట్ చేయించారు. నకిలీ పట్టాలను సైతం ఇచ్చారు. ఈక్రమంలో వైసీపీ నేతల భూ ఆక్రమణపై పత్రికల్లో వరుసగా కథనాలు వచ్చాయి. దీంతో అప్పటి తహసీల్దార్ అందులో ఆ భూమి ప్రభుత్వ భూమి అని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయించారు. దీంతో వైసీపీ నాయకుల దందాకు తాత్కాలికంగా బ్రేకులు పడ్డాయి.

**చక్రంతిప్పిన గ్రామ రెవెన్యూ అధికారి**

గత వైసీపీ ప్రభుత్వంలో భూదోపిడీకి పాల్పడే కొంతమంది వైసీపీ నాయకుల తాయిలాలకు తలొగ్గిన ఒక గ్రామ రెవెన్యూ అధికారి సర్వే నెం.659–3 సంబంధించిన రికార్డును తారుమారు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో అందులో భూమి ప్రభుత్వ భూమేనని తన చేతులతో హెచ్చరిక బోర్డు ఏర్పాటుచేశారు. ఆ తర్వాత పొరపాటున ప్రభుత్వ భూమి అని అందులో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసినట్లు అందులో ఓ మహిళకు అసైన్డ్ పట్టా ఉందని ఆమె సాగులో ఉన్నట్లు తప్పుడు నివేదిక ఉన్నతాధికారులకు ఇచ్చారు. తొలుత ప్రభుత్వ భూమి అని బోర్డు ఏర్పాటు చేసి, ఆ తర్వాత సాగులో లేకపోయిన ఉన్నట్లు, పట్టా ఉన్నట్లు ధ్రువీకరణ చేయడంలో పక్కాగా వైసీపీ నేతల తాయిలాలకు తలొగ్గినట్లు తెలుస్తోంది. గ్రామ రెవెన్యూ అధికారితోపాటు గత వైసీపీ ప్రభుత్వంలో పనిచేసిన ఒక తహసీల్దార్, కార్యాలయ సిబ్బంది పాత్ర సైతం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

**20 నెలల తర్వాత రంగప్రవేశం చేసిన వైసీపీ నాయకులు**

వైసీపీ ప్రభుత్వంలో భూమిని కాజేయడానికి ప్రయత్నించి విఫలమైన వైసీపీ నాయకులు కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత దాదాపు 20నెలల తరువాత ఆ భూమిలోకి రంగప్రవేశం చేశారు. గతంలో వారికి సహకరించిన గ్రామ రెవెన్యూ అధికారి ఇప్పుడు కూడా అక్కడే పనిచేస్తుండటంతో కలిసొచ్చింది. గతంలో ఆయన ఇచ్చిన తప్పుడు నివేదికలు, అసైనీని అడ్డుపెట్టుకొని పదేళ్లకుపైగా సాగులో లేని భూమిలో రాత్రికి రాత్రే మామిడి మొక్కలు వేసి కంచెలు వేశారు. ఆ తరువాత కూడా అందులో పేపర్ లేఅవుట్ మీద ప్లాట్లు విక్రయించడం చర్చనీయాంశంగా మారింది.

**పట్టా ఉన్న మహిళను విచారించిన తహసీల్దార్**

అసైన్‌మెంట్ పట్టా ఉన్న మహిళను తహసీల్దార్ ఎన్‌వీబీ.రాజేష్ విచారించారు. విచారణ సమయంలో కూడా మహిళ వద్ద గతంలో ప్రభుత్వం కేటాయించినట్లు ఒర్జినల్ పట్టాను సైతం చూపలేకపోయింది. అంతేకాకుండా సుమారు 10ఏళు భూమి సాగులో లేకపోవడం, గత వైసీపీ ప్రభుత్వంలో ప్రభుత్వ భూమి రెవెన్యూ అధికారులు హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేయడం ఇవన్నీ కూడా ఈ భూమి ప్రభుత్వ భూమేనని నిర్ధారణ బలపరుస్తున్నాయి.

**ప్రజాప్రయోజనాలకు వినియోగించాలంటున్న స్థానికులు**

659–3 ఉన్న భూమి ఎప్పటి నుంచో ప్రభుత్వ భూమిని, దానిని కొంతమంది వైసీపీ నాయకులు నకిలీపత్రాలతో ఆక్రమించుకుని అమ్మకాలు చేస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ ఉన్నతాధికారులు లోతుగా విచారణ జరిపించి ఆ భూమిని స్వాధీనం చేసుకొని ప్రభుత్వ, ప్రజాప్రయోజనాలకు ఉపయోగించాలని కోరుకుంటున్నారు.

# డ్రైవర్లు సేవలు అభినందనీయం... ఆర్ టి ఓ నాగలక్ష్మి







క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్, రహదారి భద్రత మసోత్సవాలు ముగింపు సందర్భంగా 6.00 కేఎంపిఎల్ పైసాధించిన 50 మంది ఆర్టిసి 12 మంది ఆన్ కాల్ డ్రైవర్స్ ను సన్మాన కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమనకి ఆర్టీవో నాగలక్ష్మీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భద్రత లో డ్రైవర్స్ సేవలను కొనియాడి, వారికి అభినందనలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీస్ డిపో మేనేజర్ రాపూరి శ్రీనివాసరావు, ఎం ఎఫ్, ట్రాఫిక్ సిఐ ప్రసాదు,ఆయా అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

# తాడిపత్రిలో 30 అడుగుల వాసవీమాత విగ్రహం



క్రైం కౌంటర్ న్యూస్ : తాడిపత్రి, జనవరి 31 అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణం సమీపంలోని కడప రహదారిలో వాసవీ మాత 30 అడుగుల విగ్రహాన్ని మంత్రి టీజీ భరత్, ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి ప్రారంభించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తాడిపత్రిలో వాసవీమాత భారీ విగ్రహాన్ని సర్కిల్‌లో ఏర్పాటు చేయడం గర్వకారణమని మంత్రి భరత్ అన్నారు. ఇక్కడి ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి సహాయ సహకారాలు అందించడంవల్లే వాసవీమాత విగ్రహం ఏర్పాటు చేయగలిగామని అన్నారు. ఆర్యవైశ్యులతో జేసీ కుటుంబానికి విడదీయరాని బంధం ఉందని మంత్రి అన్నారు. గత ప్రభుత్వం ఆర్యవైశ్యులను నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. 2014లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన సమయంలో ఆర్యవైశ్యుల కార్పొరేషన్ ఏర్పాటు చేశారని అన్నారు. ఆర్యవైశ్యులు వ్యాపారాల్లోనే కాదు, రాజకీయ రంగంలోనూ రాణించాలన్నారు.

## ఇంటింటికీ తిరిగి.. యోగక్షేమాలు అడిగి..



క్రైం కౌంటర్ న్యూస్ :ఒంగోలు, కలెక్టరేట్, జనవరి 31 : పేదల సేవలో పేరుతో రాష్ట్రప్రభుత్వం చేపట్టిన సామాజిక పింఛన్ల పంపిణీ ఈసారి కూడా ఒక రోజు ముందుగానే చేశారు. సాధారణం గా ప్రతినెలా 1వతేదీన వీటిని అందజేస్తారు. అయితే ఈసారి ఒకటో తేదీ ఆదివారం రావడంతో ఒకరోజు ముం దుగానే ఫించన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. తదనుగుణంగా జిల్లావ్యాప్తంగా శనివారమే పంపిణీ చేశారు. ఈ నెలలో విభజిత జిల్లా ప్రకారం జరగ్గా ప్రస్తుత జిల్లాలోని ఆరు నియోజకవర్గాలకు సంబంధించి 2,20,246 మంది లబ్ధిదారులకు రూ.95.22కోట్లు మంజూరయ్యాయి. చలి తీవ్రత, మంచు అధికంగా ఉన్నప్పటికీ ఉదయాన్నే సచివాలయాల సిబ్బంది, వారికి తోడుగా స్థానిక టీడీపీ శ్రేణులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పలుకరించి యోగక్షేమాలు అడిగి మరీ పింఛన్ సొమ్మును అందజేశారు. ప్రభుత్వ ఆదేశాలతో మంత్రి నుంచి స్థానిక నేతల వరకు తమ ప్రాంతాల్లో ఈ ప్రక్రియలో భాగస్వాములయ్యారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కందుకూరులో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుతో కలిసి పింఛన్లు పంపిణీ చేశారు. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, కలెక్టర్ రాజాబాబు పాల్గొన్నారు. జిల్లాకు చెందిన మంత్రి డాక్టర్ డీఎస్‌బీవీ.స్వామి తన నియోజకవర్గంలోని మర్రిపూడి మండలం కూచిపూడిలో పింఛన్లు పంపిణీ చేశారు. పొన్నలూరు మండలం చెరువుకొమ్ముపాలెంలో మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ నగరంలోని 21వ డివిజన్ ధారావారితోటలో పింఛన్లు పంపిణీ చేయగా ఎస్‌ఎన్‌పాడులోని ఎస్టీకాలనీలో పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఎస్‌ఎన్‌పాడు ఎమ్మెల్యే బీఎన్.విజయకుమార్ పాల్గొన్నారు. టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి దర్శిలో ఈ కార్యక్రమంలో పాల్గొనగా ఇతర చోట్ల కూడా స్థానిక నేతలు, వివిధ స్థాయిల్లోని అధికారుల ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ జరిగింది. ఉదయం పది గంటలకే మూడింట రెండొంతుల మందికి అందజేశారు. సాయంత్రానికి 90శాతం మందికి ఇచ్చారు. మిగిలిపోయిన వారికి సోమవారం అందజేయనున్నారు.

## నారా లోకేష్ ను కలిసిన.. ఆకుపాటి వెంకటేష్




పామూరు, జనవరి 31, క్రైం కౌంటర్ యువ నేత భవిష్యత్ ఆంధ్ర ప్రదేశ్ ఆశా కిరణం , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు...ఆకుపాటి వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిశారు.

# అక్రమాల నిగ్గుతేలుస్తాం

## జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు

క్రైం కౌంటర్ న్యూస్ : దర్శి, జనవరి 31 ఎరువుల విక్ర యాల్లో అక్రమాలను నిగ్గుతేలుస్తామని జిల్లా వ్యవసాయాధికారి ఎస్.శ్రీనివాసరావు స్పష్టం చేశారు. 'అలా నీరుగార్చారు' శీర్షికన శనివారం 'ఆంధ్రజ్యోతి' లో ప్రచురితమైన కథనంపై ఆయన స్పందించారు. జిల్లాలోని పలువురు హోల్‌సేల్ డీలర్లకు ఇప్పటికే నోటీసులు జారీచేశామని చెప్పారు. మిగిలిన వారికి కూడా నోటీసులు పంపించి రికార్డులు తనిఖీ చేస్తామన్నారు, అక్రమాలకు పాల్పడినవ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎరువుల కంపెనీలతో కూడా కొన్నిరోజుల క్రితం సమావేశం నిర్వహించి యూరియాతోపాటు లింక్‌లు అంటకట్టవద్దని, ఎమ్మార్పీకి మాత్రమే విక్రయించాలని ఆదేశాలు జారీచేసినట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమించితే 1985 యాక్ట్ ప్రకారం కఠినచర్యలు తీసు కుంటామని హెచ్చరించినట్లు ఆయన వివరించారు. ఎక్కడైనా రైతులకు యూరియా అందకపోతే వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.

# సినిమా



## ఆ హీరో కోసం ఏమైనా చేస్తా.

నటుడు జగపతి బాబు గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. ఒకప్పుడు హీరోగా అలరించిన ఆయన.. ఇప్పుడు సహాయ నటుడిగా, విలన్ పాత్రలతో బిజీగా ఉంటున్నారు. సినీరంగంలో తన కెరీర్, వ్యక్తిగత జీవితం, తోటి సినీ ప్రముఖులతో తన సంబంధాలపై ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర కామెంట్స్ చేశారు. తన కెరీర్ పతనం ప్రారంభమైన ఆరు నెలల తర్వాత భారీ అప్పులు చేసి ఇల్లు కట్టడమే తన జీవితంలో చేసిన పెద్ద తప్పు అని ఆయన భావోద్వేగంగా తెలిపారు. దాదాపు 15-20 సంవత్సరాల పాటు ఆ అప్పులకు వడ్డీలు చెల్లించానని, ఇది తన జీవితంలో పెద్ద నష్టమని పేర్కొన్నారు. తన కుటుంబం తన సమస్యలను తెలుసుకుని బాధపడకూడదనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నానని, ఈ కష్టకాలంలో తన కుటుంబం ఎంతో మద్దతుగా నిలిచిందని, అది తన అదృష్టమని జగపతి బాబు అన్నారు.సైరా నరసింహారెడ్డి చిత్రంలో తన పాత్ర గురించి మాట్లాడుతూ, ఇది తాను గతంలో చేసిన పాత్రల కంటే భిన్నంగా ఉంటుందని చెప్పారు. ఈ సినిమా నిర్మాణ విలువలు, ముఖ్యంగా రామ్ చరణ్ ప్రొడక్షన్ విషయంలో చూపిన శ్రద్ధను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. జార్జియాలో షూటింగ్ సమయంలో చిన్న యూనిట్ సభ్యుల నుండి పెద్దవారి వరకు అందరికీ అద్భుతమైన ఆతిథ్యం, భోజనం, వసతి, వైద్య సేవలు అందించారని, రామ్ చరణ్ సైలెంట్‌గా వచ్చి అన్ని ఏర్పాట్లు చక్కగా చేశారని అన్నారు.. చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జునలతో కలిసి నటించిన తాను వెంకటేష్‌తో మాత్రం ఇంకా చేయలేదని తెలిపారు.

నాగార్జునతో తనకున్న బంధం, ఆయనపై తనకున్న అపారమైన గౌరవం గురించి మాట్లాడుతూ, నాగార్జున తనకంటే రెండు, మూడేళ్ల పెద్దవారని, అన్నయ్యలా కాకుండా స్నేహితుడిలా ఎక్కువ అని పేర్కొన్నారు. ప్రతీ రెండు రోజులకోసారి నాగార్జునను తలుచుకుంటానని, ఆయన జీవితాన్ని జీవించే విధానం తనకెంతో నచ్చుతుందని జగపతి బాబు చెప్పారు. సంపాదించడమే కాదు, ఖర్చు పెట్టడం, ఇవ్వడం కూడా నాగార్జునకు తెలుసని, ఆయన ప్రతి విషయంలోనూ పూర్తి హస్తం పెట్టి, నిజాయితీగా కృషి చేస్తారని ప్రశంసించారు. నాగార్జున, వెంకటేష్ వంటి వారి ఆలోచనా విధానం, ఆచరణాత్మకత ఎంతో బాగుంటాయని, వారు తమ జీవితాలను అద్భుతంగా జీవిస్తున్నారని అన్నారు.





## హోటళ్లలో తిన్న తర్వాత సోంపు ఎందుకు ఇస్తారో తెలుసా..?

మన దేశంలో భోజనం ముగిశాక గుప్పెడు సోంపు నోట్లో వేసుకోవడం శతాబ్దాలుగా వస్తున్న ఆచారం. హోటళ్లకు వెళ్లినా, శుభకార్యాలకు వెళ్లినా భోజనం తర్వాత సోంపును తప్పనిసరిగా వడ్డిస్తారు. అయితే ఇది కేవలం నోటి దుర్వాసన పోగొట్టడానికే అనుకుంటే పొరపాటే.. సోంపుకు కొంచెం జీలకర్ర తోడైతే అది శరీరానికి ఒక శక్తివంతమైన సహజ ఔషధంగా మారుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. భోజనం చేసిన వెంటనే కడుపులో జీర్ణ ప్రక్రియ మొదలవుతుంది. ఆ సమయంలో సోంపు, జీలకర్ర కలిపి నమలడం వల్ల కడుపులోని ఎంజైమ్‌లు చురుగ్గా మారుతాయి. జీలకర్ర జీవక్రియను వేగవంతం చేస్తుంది. ఆహారం త్వరగా శక్తిగా మారేలా చూస్తుంది. ఇది కడుపులోని కండరాలను రిలాక్స్ చేసి, ఆహారం సులభంగా ముందుకు సాగేలా చేస్తుంది. దీనివల్ల భోజనం తర్వాత కడుపు భారంగా అనిపించదు.గ్యాస్, అసిడిటీకి చెక్

నేటి కాలంలో చాలామందిని వేధిస్తున్న ప్రధాన సమస్య గ్యాస్, అసిడిటీ. రాత్రిపూట భోజనం తర్వాత గ్యాస్‌తో ఇబ్బంది పడేవారికి ఈ రెండింటి కలయిక అద్భుతంగా పనిచేస్తుంది. సోంపు కడుపులో గ్యాస్ ఏర్పడకుండా నిరోధిస్తే, జీలకర్ర పేరుకుపోయిన గ్యాస్‌ను బయటకు పంపడంలో సహాయపడుతుంది. గుండెల్లో మంట లేదా ఛాతీలో అసిడిటీగా అనిపించే వారికి సోంపు చల్లదనాన్ని ఇచ్చి ఉపశమనం కలిగిస్తుంది.

బరువు తగ్గడం నుండి షుగర్ కంట్రోల్ వరకు..

సోంపు, జీలకర్ర కేవలం జీర్ణక్రియకే పరిమితం కాదు వీటి వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి:బరువు తగ్గడం: జీలకర్ర శరీరంలోని మెటబాలిజంను పెంచుతుంది, ఇది క్యాలరీలను త్వరగా కరిగించడానికి తోడ్పడుతుంది.

నోటి ఆరోగ్యం: సోంపు నోటిలోని బ్యాక్టీరియాను చంపి, సహజమైన మౌత్ ఫ్రెషనర్‌గా పనిచేస్తుంది.

షుగర్ లెవల్స్: డయాబెటిస్ ఉన్నవారిలో రక్తంలోని చక్కెర స్థాయిలను సమతుల్యం చేయడంలో జీలకర్ర కొంతవరకు సహాయపడుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి.

డిటాక్స్: ఇవి కాలేయం, మూత్రపిండాలను లోపలి నుండి శుభ్రపరచడానికి సహకరిస్తాయి.

ఎలా తీసుకోవాలి?

భోజనం ముగిసిన తర్వాత ఒక చిన్న చెంచా సోంపు, అర చెంచా వేయించిన జీలకర్ర కలిపి బాగా నమిలి తినాలి. ఇలా క్రమం తప్పకుండా చేయడం వల్ల దీర్ఘకాలిక కడుపు సమస్యల నుండి విముక్తి పొందవచ్చు.



## షుగర్ ఉన్నవాళ్లు పెరుగు తింటే ఏమవుతుంది..?

భారతీయుల భోజనంలో పెరుగు లేనిదే ముద్ద దిగదు. జీర్ణక్రియకు, ఎముకల బలానికి, రోగనిరోధక శక్తికి పెరుగు ఒక దివ్యౌషధం. అయితే, పెరుగు తినడం గురించి మనలో చాలామందికి కొన్ని భయాలు, సందేహాలు ఉన్నాయి. రాత్రి పూట తినకూడదని కొందరు, జలుబు చేస్తుందని మరికొందరు అంటుంటారు. ఈ అపోహలపై మహారాష్ట్రకు చెందిన హోమియోపతి నిపుణుడు సాయాజీరావు గైక్వాడ్ క్లారిటీ ఇచ్చారు. ఆ వివరాలు ఇప్పుడు చూద్దాం.

పెరుగు తింటే జలుబు, దగ్గు వస్తుందా?

చాలామంది పెరుగు తింటే జలుబు చేస్తుందని భయపడతారు. అయితే దీనికి ఎటువంటి శాస్త్రీయ ఆధారాలు లేవని డాక్టర్ గైక్వాడ్ స్పష్టం చేశారు. పెరుగు తిన్న తర్వాత ఎవరికైనా అసౌకర్యంగా అనిపిస్తే, అది వారి శరీర తత్వాన్ని బట్టి ఉంటుందే తప్ప అందరికీ వర్తించదు.

డయాబెటిస్ ఉన్నవారు పెరుగు తినవచ్చా?

మధుమేహ వ్యాధిగ్రస్తులు పెరుగుకు దూరంగా ఉండక్కర్లేదు. తియ్యని పెరుగులో గ్లైసెమిక్ లోడ్ తక్కువగా ఉంటుంది. పెరుగు శరీరంలో ఇన్సులిన్ పనితీరును మెరుగుపరుస్తుంది. భోజనంతో పాటు తక్కువ మొత్తంలో పెరుగు తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగవు.

రాత్రి పూట పెరుగు తినకూడదా?

రాత్రి పూట పెరుగు అస్సలు తినకూడదనే కఠినమైన నియమం ఏమీ లేదు. మంచి జీర్ణశక్తి ఉన్నవారు రాత్రి భోజనంలో పెరుగును నిరభ్యంతరంగా చేర్చుకోవచ్చు. అయితే మరీ భారీగా ఉండే ఆహారాలు లేదా వేయించిన వంటకాలతో కలిపి తీసుకుంటే కొందరికి అసౌకర్యం కలగవచ్చు.

ప్యాక్ చేసిన పెరుగు ఆరోగ్యకరమేనా?

మార్కెట్లో దొరికే అన్ని ప్యాక్డ్ పెరుగుల్లో ప్రోబయోటిక్స్ ఉండవు. మీరు ప్యాక్డ్ పెరుగు కొనేటప్పుడు దాని లేబుల్ మీద ప్రోబయోటిక్ అని ఉందో లేదో కచ్చితంగా తనిఖీ చేయాలి. వీలైనంత వరకు ఇంట్లో తోడు పెట్టుకున్న తాజా పెరుగు వాడటమే శ్రేయస్కరం.

## టీమిండియాకు గుడ్‌న్యూస్..

2026 టీ20 ప్రపంచ కప్ ప్రారంభానికి కొద్ది రోజులే మిగిలి ఉంది. ఈ క్రమంలో భారత స్టార్ బ్యాటర్ తిలక్ వర్మ ఉదర సమస్యకు శస్త్రచికిత్స చేయించుకుని పునరావాసం పూర్తి చేసుకున్నాడు. ప్రస్తుతం బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (జశీజు) నుంచి డిశ్చార్జ్ కావడంతో భారత జట్టుకు శుభవార్తగా మారింది. విజయవంతంగా మ్యాచ్ ఫిట్‌నెస్‌ను తిరిగి పొందాడు. ఫిట్‌నెస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన తిలక్ ఫిబ్రవరి 3న ముంబైలో టీమిండియాలో చేరనున్నాడు.

ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభం కానున్న టీ20 ప్రపంచ కప్‌లోకి భారత్ అడుగుపెడుతుండటం పట్ల తిలక్ పునరాగమనం శుభసూచకం. ఈ అద్భుతమైన సౌత్‌పావ్ టీ20ఐలలో కాలక్రమేణా తన బ్యాటింగ్ సామర్థ్యాన్ని నిరూపించుకున్నాడు. నంబర్ 3లో తనదైన పాత్రను పోషించేందుకు సిద్ధంగా ఉన్నాడు.

తిలక్ లేకపోవడంతో, ఇషాన్ కిషన్ 3వ స్థానంలోకి అడుగుపెట్టి న్యూజిలాండ్‌తో జరిగిన టీ20 సిరీస్ లో తుఫాన్ ఇన్నింగ్స్ లతో చెలరేగిపోయాడు. ఇది జట్టు మేనేజ్‌మెంట్‌కు తలనొప్పిలా మారింది. ఇప్పుడు ఇద్దరు ఎడమచేతి వాటం ఆటగాళ్లను ప్లేయింగ్ శ×లో ఎలా చేర్చాలో లేదా వారి దూకుడు నైపుణ్యాల దృష్ట్యా ఎవరైనా జట్టు నుంచి బయటకు ఎవరిని పంపాలో తెలియక తికమక పడుతున్నారు.

ఫిబ్రవరి 4న నవీ ముంబైలోని డివై పాటిల్ స్టేడియంలో దక్షిణాఫ్రికాతో జరిగే టి20 ప్రపంచ కప్ వార్మప్ మ్యాచ్‌కు తిలక్ అందుబాటులో ఉండాలి. ఈ టోర్నమెంట్ 23 ఏళ్ల యువకుడికి కెరీర్‌లో ఒక మైలురాయి అవుతుంది. ఎందుకంటే తొలిసారి ఐసీసీ ఈవెంట్‌లో కనిపించనున్నాడు. అతని చివరి టీ20ఐ మ్యాచ్ డిసెంబర్ 2025లో దక్షిణాఫ్రికాపై 42 బంతుల్లో 73 పరుగులతో దూకుడుగా కనిపించాడు. తిలక పునరాగమనం టీమిండియాకు బలమైన బ్యాటింగ్ లైనప్ ఉందని చూపిస్తోంది.

2026 టీ20 ప్రపంచ కప్ కోసం భారత జట్టు..

భారత క్రికెట్ జట్టు: సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, సంజు శాంసన్, శివమ్ దూబే, ఇషాన్ కిషన్, హార్దిక్ పాండ్యా, అర్ష్‌దీప్ సింగ్, జస్ప్రీత్ బుమ్రా, హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, రింకు సింగ్.




## తిరువనంతపురంలో భారత్ జైత్రయాత్ర..

తిరువనంతపురం వేదికగా జరిగిన చివరి టీ20 పోరులో టీమిండియా సింహగర్జన చేసింది. బ్యాటింగ్‌లో ఇషాన్ కిషన్ శతక్కొడితే, బౌలింగ్‌లో అర్ష్‌దీప్ సింగ్ ఐదు వికెట్లతో కివీస్ నడ్డి విరిచాడు. చివరి వికెట్‌ను ఫినిషర్ రింకూ సింగ్ తీయడం ఈ మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచింది. దీంతో న్యూజిలాండ్‌ను 46 పరుగుల తేడాతో ఓడించిన భారత్, ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 4-1తో ఘనంగా కైవసం చేసుకుంది.

టీ20 వరల్డ్ కప్ 2026కు ముందు టీమిండియా అదిరిపోయే ముగింపునిచ్చింది. శనివారం జరిగిన ఆఖరి టీ20లో భారత్ అన్ని విభాగాల్లోనూ ఆధిపత్యం ప్రదర్శించింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్, ఓపెనర్ ఇషాన్ కిషన్ కేవలం 42 బంతుల్లోనే చేసిన మెరుపు సెంచరీ (103) మరియు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (63), హార్దిక్ పాండ్యా (42) మెరుపులతో నిర్ణీత 20 ఓవర్లలో 271/5 పరుగుల రికార్డు స్కోరును నమోదు చేసింది.

272 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ జట్టు ఒకానొక సమయంలో టీమిండియాను భయపెట్టింది. ఫిన్ అలెన్ కేవలం 38 బంతుల్లోనే 80 పరుగులు చేసి భారత్‌ను ఒత్తిడిలోకి నెట్టాడు. అయితే యువ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ తన స్పెల్‌తో మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. కీలక సమయంలో వికెట్లు తీస్తూ కివీస్ జోరుకు బ్రేకులు వేశాడు. అర్ష్‌దీప్ తన 4 ఓవర్ల కోటాలో 51 పరుగులు ఇచ్చినప్పటికీ, 5 వికెట్లు పడగొట్టి (ఫైఫర్) కివీస్ పతనాన్ని శాసించాడు.

మధ్యలో అక్షర్ పటేల్ రెండు కీలక వికెట్లు తీయగా, వరుణ్ చక్రవర్తి ఒక వికెట్ సాధించాడు. చివరికి న్యూజిలాండ్ జట్టు 19.4 ఓవర్లలో 225 పరుగులకు ఆలౌట్ అయింది. విచిత్రమైన విషయం ఏమిటంటే, మ్యాచ్ చివరి వికెట్‌ను పార్ట్-టైమ్ బౌలర్ రింకూ సింగ్ తీసి అందరినీ ఆశ్చర్యపరిచాడు. దీంతో 46 పరుగుల తేడాతో భారత్ విజయం సాధించడమే కాకుండా, సిరీస్‌ను 4-1తో గెలుచుకుంది. టీ20 చరిత్రలో భారత్‌కు ఇది మూడో అత్యధిక స్కోరు కావడం విశేషం.




Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H.No. 1-94, Nekunampuram, Pokur, Prakasam, Andhra Pradesh - 523113. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com